పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

## వేసవి విపత్తులపై అప్రమత్తంగా ఉండాలి అగ్ని ప్రమాదాలపై వేగవంతమైన స్పందన ముఖ్యం..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..





విజయవాడ, పెన్ పవర్, మే, 26, వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లాలో అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల పట్ల అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మంగళవారం విజయవాడ బస్ స్టేషన్ సమీపంలోని ఫైర్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలను పరిశీలించారు. అత్యవసర సేవలకు వినియోగించే ఉపకరణాలను పరిశీలించారు. ఎత్తయిన భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఉపయోగించే ప్రత్యేక వాహనాన్ని పరిశీలించి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఫైర్ స్టేషన్‌లోని కమ్యూనికేషన్ వ్యవస్థ పనితీరును కూడా సమీక్షించారు. అత్యవసర సమాచారాన్ని అందుకునేలా, చేరవేసే విధంగా కమ్యూనికేషన్ వ్యవస్థ క్రియాశీలంగా ఉండాలన్నారు. ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో ఫైర్ సర్వీసెస్ కీలక భూమిక పోషిస్తాయని పేర్కొన్నారు. వేసవి కాలంలో షార్ట్ సర్క్యూట్లతో పాటు వివిధ కారణాల వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని...

ఈ నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అప్రమత్తంగా ఉ ఒడి భద్రతా చర్యలు పాటించాలని సూచించారు. ఫైర్ 101 సర్వీసు ద్వారా వచ్చే కాల్స్‌తో పాటు పోలీస్ కంట్రోల్ రూమ్, డయల్ 100 ఇలా వివిధ మార్గాల ద్వారా వచ్చే కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, సహాయ అగ్నిమాపక అధికారి సీహెచ్ సూర్యప్రకాశ్‌రావు తదితరులు ఉన్నారు...

## లోకేశ్ ఎదుగుదలతో తన రాజకీయ జీవితం ముగుస్తుందన్నదే జగన్ భయం : ప్రత్తిపాటి

### చంద్రబాబు, లోకేశ్ లు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తే, యువత తన దుష్ప్రచారం నమ్మరన్న కడుపుమంటతోనే జగన్ కుట్ర రాజకీయాలు చేస్తున్నాడు.
### ఏటా జాబ్ క్యాలెండర్ అని నమ్మించి, యువత జీవితాల్ని మత్తుకు బలిచేశాడు
### 29న నిర్వహించే మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

చిలకలూరిపేట , పెన్ పవర్, మే 26 : చిలకలూరిపేట : తన అంచనాలకు అందనివిధంగా రాష్ట్రంలో, జాతీయరాజకీయాల్లో లోకేశ్ ఎదుగుతున్న తీరుతో జగన్ లో భయం మొదలైందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తన పనితీరు, సమర్థతతో టీడీపీ యువనేత అటు ప్రజల్లో, ఇటు ప్రభుత్వంలో ఇప్పటికే మంచి పట్టు సాధించి, తన రాజకీయ జీవితానికి ముగింపు పలికే స్థాయికి చేరాడన్న ఈర్ష్యతోనే జగన్, లోకేశ్ ను లక్ష్యంగా చేసుకొని నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక టీడీపీ నేతలతో కలిసి తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. లోకేశ్, చంద్రబాబులపై జగన్ విషప్రచారం.. మహానాడు నిర్వహణ.. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు సహా పలు అంశాలపై ఆయన స్పందించారు.

ఐదేళ్లు అధికారంలో ఉండి జగన్ చేయలేని దాన్ని, లోకేశ్ నెలల వ్యవధిలో సాకారంచేసి 15వేలకు పైగా నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాడని ప్రత్తిపాటి చెప్పారు. తాను సృష్టించిన అడ్డంకులు, కోర్టుల్లో వేసిన 200కు పైగా కేసుల్ని దాటుకొని మరీ లోకేశ్ మెగా డీఎస్సీని అమలుచేశాడన్న ఉక్రోషంతోనే జగన్ నిరాధార ఆరోపణలకు తెగబడ్డాడన్నారు. ఇదే విధంగా చంద్రబాబు, లోకేశ్ లు ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీచేసి, 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని నెరవేరిస్తే యువత దృష్టిలో తాను ఎప్పటికీ శత్రువుగానే మిగిలిపోతాన్న భయమే జగన్ తో దుష్ప్రచారం చేయిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. తాను యువత జీవితాలను మత్తులో ముంచితే, లోకేశ్ వారిని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేయడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతునాడన్నారు. విషప్రచారంతో ప్రజల్ని నమ్మించాలన్న లక్షణం జగన్ రక్తంలోనే ఉందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయాల్లో వేగంగా ఎదుగుతున్న లోకేశ్ కు చెక్ పెట్టాలన్న దురాలోచనతో పాటు, చంద్రబాబు, లోకేశ్ ల కష్టంపై, ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న పాజిటివ్ నెస్ పై నెగటివ్ ప్రచారంతో లబ్ధిపొందాలన్నదే జగన్ తాపత్రయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. జగన్ ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడటమే గాక, సూపర్ -6 అమలులోనూ చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారన్నారు. యువనేత లోకేశ్ పార్టీలో యువత, మహిళల ప్రాతినిధ్యం పెంచే దిశగా కసరత్తు చేస్తున్నారని, దానిలో భాగంగానే తాజాగా ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలో సమర్థత, అనుభవానికి ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు.

హైబ్రిడ్ మోడ్ మహానాడుకు గిన్నిస్ రికార్డ్స్ పురస్కారం..

దేశంలోనే తొలిసారి టీడీపీ నిర్వహిస్తున్న హైబ్రిడ్ మోడ్ మహానాడు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కనుందని, ఎల్ఈడీ స్క్రీన్స్, డిజిటల్ అటెండెన్స్, వంటి విభిన్న ఆలోచనలతో ఈ మహానాడు పార్టీ చరిత్రలో ప్రత్యేకస్థానం పొందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. దేశ ఆర్థిక పరిరక్షణ కోసమే వినూత్న విధానంలో ఈ సారి టీడీపీ పండగను సరికొత్తగా నిర్వహించాలని అధినేత చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ఆలోచన చేశారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహానాడు నిర్వహణలోనూ మార్పులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్ల నుంచి



ఒక్కో క్లస్టర్ పరిధిలో 500 మంది చొప్పున నియోజకవర్గంలో 5 నుంచి 6 వేల మంది భాగస్వాములు అవుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలోనే శాశ్వత సభ్యత్వాల స్థానంలో చిలకలూరిపేట మూడో స్థానంలో నిలిచిందని, నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో మహానాడు నిర్వహణ ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. చంద్రబాబు మార్గదర్శకాలు, లోకేశ్ సూచనలు, అనుగుణంగా మహానాడును విజయవంతం చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్యక్షంగా నెల్లూరులో మహానాడు నిర్వహించి ఉంటే వేల వాహనాలకు లక్షల లీటర్ల ఇంధన ఖర్చయ్యేదన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రథమ కర్తవ్యం

నియోజకవర్గంతో పాటు.. పల్నాడు ఇతర జిల్లాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్తిపాటి ఫౌండేషన్ విశేషంగా కృషి చేస్తోందని, దానిలో భాగంగానే 29వ తేదీన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తోందని ప్రత్తిపాటి తెలియచేశారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే వారికి ఉచిత వైద్యసేవలే కాకుండా .. కంటి ఆపరేషన్లు కూడా చేస్తారని చెప్పారు. శిబిరానికి వచ్చే ప్రజలకోసం భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రతిఏటా మే 29న ప్రత్తిపాటి ఫౌండేషన్, ప్రముఖ వైద్య సంస్థలతో కలిసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. ఈ తరహా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ అనారోగ్య సమస్యల నుంచి బయటపడాలని ప్రత్తిపాటి సూచించారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గ అబ్జర్వార్ రాష్ట్ర కార్యదర్శి ఆడక స్వాములు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, షేక్ మస్తాన్ వలి, మురకొండ మల్లిబాబు, షేక్ వహబ్, బేరింగ్ మౌలాలి, గంజి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం -- డాక్టర్ బలరామకృష్ణ తేజస్వి



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 26 : చిలకలూరిపేట : మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 29వ తేదీ శుక్రవారం పేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్ నందు ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర్ కంటి వైద్యశాల సహకారంతో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్నిఘనంగానిర్వహించనున్నట్లు జానకి నర్సింగ్ హోమ్‌కు చెందిన డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు వారి కుమారుడు, గ్యాస్ట్రో సెంటర్ డాక్టర్ బలరామకృష్ణ తేజస్వి తెలిపారు. డాక్టర్ బలరామకృష్ణ తేజస్వి మాట్లాడుతూ, పట్టణం లో పాటు నియోజకవర్గ ప్రజలందరూ ఈ 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని తప్పనిసరిగావినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో కంటి పొరలు, కంటి శుక్రాలు, రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్ వంటి సమస్యలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఖరీదైన కంటి చికిత్సలు అవసరమైన వారికి వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు ఆహారం, రవాణా ఖర్చుల ఏర్పాట్లు కూడా చేసినట్లు వివరించారు. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్న ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, సాధారణ ప్రజలకు సులభంగా అందని కార్పొరేట్ వైద్య సదుపాయాలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని డాక్టర్ బలరామకృష్ణ తేజస్వి పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు, వారి కుమారుడు ప్రత్తిపాటి శరత్‌కు డాక్టర్ బలరామకృష్ణ తేజస్వి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావుకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుంటూరు అన్న క్యాంటీన్లలో మెరుగైన వసతులు..కమిషనర్ కె.మయూర్ అశోక్..




గుంటూరు, పెన్ పవర్, మే, 26, ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా అన్న క్యాంటీన్లకు వచ్చే సామాన్య ప్రజలు, కార్మికులకు ఇబ్బంది కలగకుండా నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కీలక ఆదేశాలు జారీ. కూల్ రూఫ్ పెయింట్: ఎండ వేడి నుంచి ఉపశమనం కోసం నగరంలోని మొత్తం 7 అన్న క్యాంటీన్లపై యుద్ధప్రాతిపదికన కూల్ రూఫ్ పెయింటింగ్. ప్రజలు కూర్చోవడానికి, వేచి ఉండటానికి వీలుగా నీడ కొరకు ప్రత్యేక షెడ్లు ఏర్పాటు భోజన నాణ్యత, పరిశుభ్రత, రోజువారీ వసతుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక నోడల్ అధికారి నియామకం. సామాన్యుడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లలో వసతుల విషయంలో రాజీ పడేదే లేదు..

## అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం మాత్రమె నిర్మాణాలు చేపట్టాలి.. కమిషనర్ కె.మయూర్ అశోక్...





గుంటూరు , పెన్ పవర్, మే, 26, మంగళవారం కమిషనర్ నగరంలోని కృష్ణబాబు కాలని, జే.కే.సి కాలేజీ రోడ్డు, పలకలూరు రోడ్డు, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను పరిశీలించి, సెట్ బ్యాక్, రోడ్డు ల కొలతలు తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఉన్న నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం మాత్రమె భావన నిర్మాణాలు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే అటువంటి నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, భవనాలు నిర్మాణ దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిర్మాణాలను నిరంతరం పరిశీలిస్తూ, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. భవన నిర్మాణదారులు నిర్మాణాలకు సంబంధించిన నిర్మాణ సామగ్రి రోడ్ల పై వేయకుండా చూడాలని, అలాగే సి అండ్ డి వేస్ట్ ఉంటె వెంటనే తొలగించాలన్నారు.

అలాగే నగరంలో పోస్టర్లు బ్యానర్లు ఉంటె వెంటనే తొలగించి, మళ్ళీ వాటిని ఏర్పాటు చేయకుండా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నెహ్రూ నగర్ 6వ లైన్ నందు రోడ్డు నిర్మించాలని స్థానిక ప్రజలు కోరగా, సదరు రోడ్డు నిర్మించడానికి అంచనాలు సిద్దం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలగే మోతిలాల్ నగర్ లో కచ్చా డ్రైన్ ప్లాస్టిక్ వ్యర్ధాలతో నిండి మురుగునీరు పారుదల లేకుండుట గమనించి, వెంటనే సదరు డ్రైన్ లో పూడికతీత పనులు చేపట్టి మురుగునీరు పారుదల జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ రాంబాబు, ఏసిపీ రెహ్మాన్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మనమే మారుదాం మన భూమిని కాపాడుదాం చెట్లను పెంచుతూ భవిష్యత్తుకు రక్షణగా నిలుద్దాంజిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...



విజయవాడ, పెన్ పవర్, మే, 26, మనమే మారి.. మన భూమిని కాపాడుకుందామని.. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్లను పెంచండి.. భవిష్యత్తును కాపాడండి.. అనే సందేశంతో రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 శాతం హరిత విస్తీర్ణం లక్ష్యంగా కృషిచేయాలని.. అదేవిధంగా పరిశ్రమల ఆవరణల్లో ఈ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలన్నారు. చెట్లను పెంచడంతో పాటు నీటి సంరక్షణ, కాలుష్య నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలుచేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని.. వర్షపు నీటి సంరక్షణ కూడా చాలా ముఖ్యమన్నారు. హరిత పట్టణాల అభివృద్ధికి గ్రీన్ బిల్డింగ్స్, ప్రజా రవాణా వినియోగం, సైక్లింగ్‌కు ప్రోత్సాహం వంటి వాటిపై దృష్టిసారించాలన్నారు. పర్యావరణ అనుకూల వస్తువులను వినియోగించాలని, ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, ఇంధన పొదుపును రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎండీ నజీనా బేగం, గనుల శాఖ డీడీ శ్రీనివాస కుమార్, ఏడీ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు...

## కరెంట్ షాక్ తగిలి వృద్ధురాలు మృతి

తెనాలి రూరల్ (గుంటూరు) :పెన్ పవర్, మే, 26 స్థానిక నాజరుపేటలో విషాద ఘటన జరిగింది. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో విద్యుత్ షాక్ కు గురై సయ్యద్ ప్యారి జాన్ (68) అనే వృద్ధ మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. ఆదివారం రాత్రి వీచిన ఈదురుగాలుల కారణంగా ఘటనా స్థలంలో విద్యుత్ సర్వీస్ వైర్ జారి వేలాడుతున్నట్లు సమాచారం. నేలరాలిన కొబ్బరి బోండాలను సేకరించే క్రమంలో సర్వీస్ వైరు తాకి ఈ ప్రమాదం జరిగినట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు. ఘటనపై పూర్తి సమాచారం విచారణలో తెలియాల్సి ఉందన్నారు. ఇదిలా ఉండగా మృతురాలి కుటుంబ సభ్యులు వివరాలు తెలిపేందుకు నిరాకరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పేటలో పోలేరమ్మ తిరుణాల వైభవం

## ఘనంగా మహా అన్నదానం

## బొందులపాలెంలో భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ వేడుకలు





చిలకలూరిపేట , పెన్ పవర్, మే 26 : చిలకలూరిపేట: పట్టణంలోని 25వ వార్డు బొందులపాలెంలో పోలేరమ్మ తిరుణాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగావు. ఈ పవిత్ర పండగను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ తిరుణాల మహోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ముఖ్య అతిథిగా జనసేన యువ నాయకులు 'మండలనేని చరణ్ తేజ'

ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు, ప్రదాత మండలనేని చరణ్ తేజ విచ్చేశారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన, తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. పేదలకు, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించడం జరిగింది.

'మండలనేని'కి ఆలయ కమిటీ ఘన సత్కారం

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మండలనేని చరణ్ తేజ కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆయన పేరున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రదాత , యువ నాయకుడిగా నిరంతరం ముందుంటున్న మండలనేని ని ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ , పట్టణ అధ్యక్షులు మునీర్ హాసన్, వీర మహిళ పొనుగు పార్టీ పరమేశ్వరి, జన సైనికులు, వీర మహిళలు,వార్డు ప్రముఖులు, జనసేన పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బక్రీద్ వేళ జంతు సంక్షేమ చట్టాలు పక్కాగా అమలు : మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు



చిలకలూరిపేట,పెన్ పవర్, మే 26 : చిలకలూరిపేట : బక్రీద్ పండుగను పురస్కరించుకుని పట్టణంలో జంతు సంక్షేమ చట్టాలు, ప్రజారోగ్య పరిరక్షణ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు చిలకలూరిపేట పురపాలక సంఘం కమిషనర్ పి. శ్రీహరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు, మాంసం వ్యాపారులకు పలు కీలక సూచనలు చేశారు. లైసెన్స్ లేని వధశాలల్లో గానీ, అనుమతి లేని ప్రదేశాల్లో గానీ పశువులను వధించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఒంటెలు, గోవులు, మూడు నెలల లోపు దూడలు, చూడి పశువులను వధించడం చట్టరీత్యా నేరమని, పశువైద్య ధ్రువీకరణ తప్పనిసరని పేర్కొన్నారు. పిఎసి చట్టం, 1960 నిబంధనలను ఉల్లంఘించి జంతువుల పట్ల క్రూరంగా ప్రవర్తించినా, అక్రమ రవాణాకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పట్టణ ప్రజలందరూ నిబంధనలకు లోబడి, శాంతియుత మరియు సామరస్య వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని కమిషనర్ శ్రీహరి బాబు కోరారు.

# జూన్ చివరికి గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలి : ప్రత్తిపాటి

## అన్నిశాఖల సిబ్బంది గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలి.

## అనుకున్న సమయానికి పనులు పూర్తికాకుంటే చర్యలు తీసుకుంటాం


## రెండో దశ టిడ్కో గృహ నిర్మాణ పనుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి





చిలకలూరిపేట , పెన్ పవర్, మే 26 : చిలకలూరిపేట : నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి కాకుంటే, చెప్పిన సమయానికి లబ్ధిదారులకు ఇళ్లు ఎలా అప్పగిస్తామని, వచ్చే నెలాఖరు నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన పూర్తి కావాల్సిందేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. మంగళవారం ఆయన టిడ్కో గృహ సముదాయంలో జరుగుతున్న రెండోదశ ఇళ్ల నిర్మాణపనుల్ని స్వయంగా పరిశీలించారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు పరిశీలించిన ప్రత్తిపాటి.. కొన్నిచోట్ల పనులు అసంపూర్తిగా ఉండటంపై అధికారుల్ని ప్రశ్నించారు. విద్యుత్ లైన్ ఏర్పాటులో ఎందుకు జాప్యం జరుగుతోందని ట్రాన్స్ కో సిబ్బందిని ప్రశ్నించారు. అవసరమైతే అదనపు పనివాళ్లను నియమించి అయినా పనులు జరిపించాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీటి పైపులైన్ ఏర్పాటు. రోడ్ల నిర్మాణం సహా ప్రధాన పనులన్నీ అనుకున్న సమయానికి పూర్తి కావాల్సిందేనని తేల్చిచెప్పారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతూ.. పనుల్లో వేగం పెరిగేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో జూన్ ఆఖరి నాటికి గృహ ప్రవేశాలు జరిగి తీరాలని, అందుకు అవసరమైన విధంగా పనుల్లో వేగం పెంచాలన్నారు. డెడ్ లైన్ ప్రకారం పనులు పూర్తికాకుంటే అధికారులపై చర్యలుంటాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఫేజ్-2 లో నిర్మించే 1008 ఇళ్లతో పాటు.. గృహ లబ్ధిదారులకోసం నిర్మిస్తున్న దుకాణ సముదాయం, అంగన్ వాడీ భవనం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పాఠశాల భవనాల నిర్మాణాలు కూడా త్వరితగతిన పూర్తికావాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఇకపై వారానికోసారి పనుల పురోగతిని పరిశీలిస్తానన్న ప్రత్తిపాటి.. ఆ సమయంలో టిడ్కో ఎస్ఈ తో సహా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. టిడ్కో గృహాల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట నియోజకవర్గం అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, టిడ్కో గృహాల అధికారి రాజేష్, షాపుంజి పల్లంజి అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధిగా ప్రత్తిపాటి కుటుంబం.. కంటి వెలుగుకు ఉచిత వైద్య శిబిరం : డాక్టర్ కందిమళ్ల వాసుదేవ అంకమ్మ చౌదరి



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 26 : చిలకలూరిపేట : మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 29వ తేదీ శుక్రవారం చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర్ కంటి వైద్యశాల సహకారంతో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు కందిమళ్ల స్పెషాలిటీ హాస్పిటల్స్ డాక్టర్ కందిమళ్ల వాసుదేవ అంకమ్మ చౌదరి తెలిపారు. ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు సందర్భంగా ప్రత్తిపాటి శరత్ నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని పట్టణ, నియోజకవర్గ ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో కంటి పొరలు, కంటి శుక్రాలు, రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్ వంటి సమస్యలకు పరీక్షలు నిర్వహించడంతో పాటు ఖరీదైన కంటి చికిత్సలు అవసరమైన వారికి ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వైద్య శిబిరానికి వచ్చే ప్రజలకు ఉచితంగా ఆహారం అందించనున్నట్లు తెలిపారు. ఇక్కడ వైద్య పరీక్షలు పూర్తైన అనంతరం ఆపరేషన్ లేదా ఇతర వైద్య చికిత్సలు అవసరమైన రోగులను శంకర్ కంటి వైద్యశాలకు తరలించేందుకు రవాణా ఖర్చును కూడా ఉచితం అని వెల్లడించారు.

గత మూడు దశాబ్దాలుగా పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందిస్తున్న ప్రత్తిపాటి కుటుంబ సేవలను డాక్టర్ కందిమళ్ల వాసుదేవ అంకమ్మ చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని డాక్టర్ కందిమళ్ల వాసుదేవ అంకమ్మ చౌదరి ఆకాంక్షించారు.

# చట్టాన్ని ఉల్లంఘించే, స్కానింగ్ సెంటర్ల, మరియు ఐవీఎఫ్ సెంటర్ల పై కఠిన చర్యలు..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...





విజయవాడ, పెన్ పవర్, మే, 26, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ-పీఎన్‌డీటీ) చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవని.. సమన్వయ శాఖల అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో గర్భస్థ పిండలింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టీ-సరోగసీ చట్టాల అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు, సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎం . సునీల్ కుమార్ హాజరైన సమావేశంలో కమిటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ. జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఫిర్యాదులు వస్తే వాటిని త్వరితగతిన విచారించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని.. చట్టంలోని నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రస్తుతమున్న స్కానింగ్ కేంద్రాలకు అదనంగా కొత్త రిజిస్ట్రేషన్లకు, రెన్యువల్ దరఖాస్తులను, మార్పుచేర్పుల (మోడిఫికేషన్) దరఖాస్తులను కమిటీ పరిశీలించి, చర్చించి, ఆమోదం తెలిపింది.ప్రస్తుతం అనుమతి ఇచ్చిన స్కానింగ్ సెంటర్లన్నీ కూడా నిబంధనల ప్రకారం పనిచేయాలని, ఆదేశించారు.ఐ వి ఎఫ్ లో సక్సెస్ రేట్ ను దంపతులకు, తెలియజేసి పూర్తి భరోసా కల్పించాలని, ఏ విధంగా తప్పు నిరుపితమైన, తదుపరి రెన్యువల్ ఇవ్వకుండా, సెంటర్ను పూర్తిగా క్యాన్సిల్ చేయబడునని హెచ్చరించినారు. అదేవిధంగా సరోగసీకి సంబంధించిన ఆరు దరఖాస్తులకు కమిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు, రెన్యువల్‌కు, మార్పులు, చేర్పులకు వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే కమిటీకి నివేదించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రేష్మీ, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా. పద్మజ, ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవో డా. నవీన్ పాల్గొన్నారు....

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం.. కమిషనర్ కే. మయూర్ అశోక్..





గుంటూరు, పెన్ పవర్, మే, 26, ఆపరేషన్ క్లీన్ స్వీప్" ద్వారా నగరంలోని పలు వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' సాధనలో భాగంగా గుంటూరు నగరాన్నిపరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పేరుతొ నాలుగు వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యాచరణను ఈ నెల 23వ తేదీ నుండి ప్రారంభించామని తెలిపారు . మే 25, 26 తేదీల్లో నగరంలోని 20 వార్డు సచివాలయాల పరిధిలో విస్తృత స్థాయిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించుట జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారులు, నగర ప్రవేశ మార్గాలు, వార్డు జంక్షన్‌లు, బ్యాక్ లైన్లు పూర్తిస్థాయిలో శుభ్రం చేయుట జరిగిందన్నారు. అదేవిధంగా గుర్తించిన 4 గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు పూర్తిగా క్లియర్ చేసి పరిశుభ్రంగా మార్చడం జరిగిందని తెలిపారు. అలాగే ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త మరియు వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని, ఈ కార్యక్రమంలో ఖాళీ స్థలాల నుండి 11 టన్నుల చెత్తను తొలగించగా, రోడ్డు మార్జిన్ల నుండి 3 టన్నులు, జంక్షన్ పాయింట్ల వద్ద నుండి 1 టన్ను చెత్తను తొలగించుట జరిగిందన్నారు. ఇప్పటివరకు మొత్తం 15 టన్నుల చెత్తను లిఫ్ట్ చేయడంతో పాటు, 64 కిలోమీటర్ల రహదారులను శుభ్రం చేసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించుట జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని వారి సహకారంతో గుంటూరు నగరానని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు నగర పాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని తెలియచేశారు.

# అశుభ్రంగా ఉన్న చికెన్ షాప్ మూసివేతకు కమిషనర్ ఆదేశం



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 26 : చిలకలూరిపేట : పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఉన్న మటన్, చికెన్ షాపులను మునిసిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో చికెన్ షాప్ అత్యంత అశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. షాపులో ఈగలు, కీటకాలు వాలకుండా వెంటనే చుట్టూ గ్లాస్ ,అద్దాలుఏర్పాటు చేయాలని, పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేయాలని యజమానికి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో శుభ్రత పాటించే వరకు ఆ చికెన్ షాపును మూసివేయాలని కమిషనర్ శ్రీహరి బాబు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు

# జంతు సంరక్షణ చట్టాలు పాటిస్తూ బక్రీద్ జరుపుకోవాలి : మండల తహశీల్దార్ హుస్సేన్



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 26 : చిలకలూరిపేట : బక్రీద్ పండుగను పురస్కరించుకుని మండల పరిధిలో జంతు సంరక్షణ, ప్రజా ఆరోగ్య పరిరక్షణ చట్టాలను కచ్చితంగా అమలు చేయనున్నట్లు మండల తహశీల్దార్ హుస్సేన్ స్పష్టం చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో పండుగ వేళ ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనుమతి లేని ప్రదేశాల్లో పశువుల వధ పూర్తిగా నిషేధించబడిందని, చట్టబద్ధంగా అనుమతించిన ప్రాంతాల్లోనే నిబంధనల ప్రకారం వధ నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా ఒంటెలు, గోవులు, మూడు నెలల లోపు దూడలు, గర్భిణీ లేదా పాలు ఇస్తున్న పశువులను వధించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. పశువుల రవాణా సమయంలో సంబంధిత పశు వైద్య అధికారుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని, జంతువుల పట్ల క్రూరత్వానికి పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం, సామాజిక సామరస్యానికి భంగం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన తహశీల్దార్ హుస్సేన్, బక్రీద్ పండుగను శాంతియుత, సోదరభావ వాతావరణంలో జరుపుకుని సామాజిక ఐక్యతకు తోడ్పడాలని కోరారు.

# డిస్కమ్ పరిధిలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తక్షణ చర్యలు.. ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి..

విజయవాడ, పెన్ పవర్, మే, 26, మంగళవారం ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిల్స్ సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఆపరేషన్స్)తో వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ విద్యుత్ అంతరాయాలకు సంబంధించి ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించే టోల్ ఫ్రీ నెంబర్ 1912 మరియు వాట్సాప్ సేవల నెంబర్ 8330911912ను ప్రజలకు విస్తృతంగా చేరువ చేయాలని ఆదేశించారు.అలాగే ప్రతి వినియోగదారునికి అందుబాటులో ఉండే విధంగా తమ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ల ఫోన్ నంబర్లు ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి సర్కిల్ పరిధిలో కాల్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. గతంలో ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో జరిగిన విద్యుత్ అంతరాయాలు, అలాగే కొన్ని ప్రాంతాల్లో వీచిన గాలులు, వర్షాల కారణంగా ఏర్పడిన నష్టాలు, స్థంబాలు కూలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టి, వీలైనంత త్వరగా సరఫరా పునరుద్ధరించాలన్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న సబ్ స్టేషన్ల



పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టెక్నికల్ డైరెక్టర్ ఆవుల మురళీకృష్ణ యాదవ్, సీజీఎం సుబ్రమణ్యాం తదితర అధికారులు పాల్గొన్నారు.

# భూ రికార్డుల నిర్వహణలో వేగం పెంచాలి -- ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహ ఆదేశాలు

నరసరావుపేట, పెన్ పవర్ మే 26: పల్నాడు జిల్లాలో భూ రికార్డుల నిర్వహణను పక్కాగా, పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహ సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. భూ పరిపాలన ప్రధాన అంశాలైన మ్యుటేషన్లు, రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పురోగతిపై సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ --- రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని, మ్యుటేషన్ దరఖాస్తులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని, అర్హులైన



రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ఎలాంటి జాప్యం లేకుండా పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. అలాగే భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ప్రజలకు భూ సేవలు వేగవంతంగా, సులభంగా అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.

# అక్షరాంధ్ర వెలుగుబాటలో మరో అడుగు..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..

విజయవాడ, పెన్ పవర్, మే, 26, స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి వెలుగుబాట అయిన అక్షరాంధ్ర కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని.. 2027 నాటికి ఎన్టీఆర్ జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో రెండో దశ కార్యక్రమం కింద ఈ ఏడాది జులై 21 నుంచి 2027, మార్చి 15 వరకు తరగతులు జరుగుతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం అక్షరాంధ్ర రెండో దశ కార్యక్రమంపై వయోజన విద్య, పంచాయతీరాజ్, మునిసిపల్, విద్య, డ్వామా, సెర్ప్, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖల అధికారులతో నగరంలోని వీఎంసీ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత ఉద్యమంలో రాష్ట్రంలో తొలి అయిదు జిల్లాల్లో ఎన్టీఆర్ జిల్లా స్థానం సంపాదించిందని.. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి అక్షరాస్యత లక్ష్యాలను చేరుకునేందుకు సరైన ప్రణాళికతో పనిచేసినట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించి 3.20 లక్షల మంది నిరక్షరాస్యుల్లో ఇప్పటికే దాదాపు లక్ష మంది అక్షరాస్యులయ్యారని తెలిపారు. ఇప్పుడు 2026-27కు సంబంధించి 87,477 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే రెండో దశ బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వయోజనులైన నిరక్షరాస్యులను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేయాలన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులు, వలంటీర్ టీచర్ల రిజిస్ట్రేషన్, యాప్‌లో అప్‌లోడింగ్, జిల్లాస్థాయి, మండలస్థాయి శిక్షణ కార్యక్రమాల అనంతరం 100 గంటల పాటు జరిగే తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఈ తరగతుల్లో ఫంక్షనల్ లిటరసీతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆడియో విజువల్స్, క్లాస్‌రూమ్ బోధన, ప్రాక్టీస్ వర్క్‌కు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. మార్చి నెలలో వారికి అసెస్‌మెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సమన్వయ శాఖల అధికారులు, జిల్లా, మండల, మునిసిపల్



స్థాయి కమిటీలు నిబద్ధతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి జి.ప్రసాదరావు, డీఈవో ఎల్.చంద్రకళ, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్యకుమారి, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డ్వామా పీడీ ఎ.రాము తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తెదేపా తరఫున 10 ఏసీలు బహూకరణ

## ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధిపదంలో నడిపిస్తాం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట, పెన్ పవర్ మే 26 : పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ప్రభుత్వ జిల్లా ఏరియా ఆసుపత్రికి తెలుగుదేశం పార్టీ తరపున 2 టన్నుల సామర్థ్యం గల 10 ఎయిర్ కండిషనర్లను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు విరాళంగా అందజేశారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి హాస్పటల్ ను సందర్శించారు. మహానాడును పురస్కరించుకొని హాస్పటల్ సిబ్బంది, రోగుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుతున్న సేవలను కొనియాడారు. ప్రస్తుతం ఆసుపత్రికి రోజుకు సగటున 1000 మంది ఔట్‌పేషెంట్లు వస్తున్నారని, నెలకు సుమారు 400 ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా నెలకు 300 నుంచి 400 వరకు సిజేరియన్ శస్త్రచికిత్సలు, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టీ, ఆప్తాల్మాలజీ విభాగాల్లో రోజుకు 50 నుంచి 100 వరకు శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని వివరించారు. ఆప్తాల్మాలజీ విభాగంలో రోజుకు



సగటున 10 ఆపరేషన్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాల తరపున సుబ్బారాయ గుప్తా డెలివరీ వార్డు అభివృద్ధికి రూ.2 లక్షలు విరాళంగా అందజేశారని తెలిపారు. ఎస్ఎస్ఎన్ కళాశాల అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ సహకారంతో ల్యాబ్ గదిని ఏసీ సదుపాయంతో ఆధునీకరించారని, వార్డుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. విజయా ఎలక్ట్రానిక్స్ సహకారంతో ఏసీలను హోల్‌సేల్ ధరకు సమకూర్చారని తెలిపారు. వేసవిలో 48 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు చేరుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా రోగులు, బాలింతలు, చిన్నారులు, వైద్య సిబ్బందికి ఇబ్బంది లేకుండా ఈ ఏసీలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, వైద్యుల గదుల్లో ఏసీలు ఏర్పాటు చేస్తామని, అవసరమైతే మరిన్ని ఏసీలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు, పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రణాళికలు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆసుపత్రి అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి త్వరలో ఆసుపత్రిని సందర్శించి ఆర్ఓ ప్లాంట్, హైటెక్ ల్యాబ్, డయాలసిస్ కేంద్రం, నియోనేటల్ యూనిట్, బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ సదుపాయాలను ప్రారంభిస్తారని తెలిపారు.

# నరసరావుపేటలో ముమ్మరంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో 16,17 వ వార్డులో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం









నరసరావుపేట, పెన్ పవర్ మే 26: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర మహాయజ్ఞంలో భాగంగా పల్నాడు జిల్లాలో మే 22 నుండి జూన్ 20 వరకు నాలుగు వారాల పాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నరసరావుపేట మున్సిపాలిటీ 16,17 వ వార్డులో మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద నుండి కూరగాయల మార్కెట్ వరకు విస్తృత స్థాయిలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తన, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ రామకోటయ్య, రమాదేవి మరియు సిబ్బంది, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా నరసరావుపేట మున్సిపాలిటీని మరింత స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీట్ కార్యక్రమం కంటే ముందుగా నరసరావుపేట నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో కూడా ముందుంటామని అన్నారు. ఇంచార్జి కలెక్టర్ సంజన సింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నాలుగు వారాల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి వారంలో రెడ్, ఎల్లో బ్లాక్ స్పాట్ల నిర్మూలన, ప్రధాన రహదారులు, జంక్షన్ల శుభ్రతపై దృష్టి సారించారు. ప్రభుత్వం ఈ డ్రైవ్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డుగా నిలుపాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి జియో-ట్యాగింగ్, డ్యాష్‌బోర్డ్ నివేదికలు, మైక్రో ప్లానింగ్ వంటి పారదర్శక వ్యవస్థలను అమలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై స్వచ్ఛాంధ్ర లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# గుంటూరు జిల్లాలో గంజాయి పై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు... ఎస్పీ వకుల్ జిందాల్..





గుంటూరు, పెన్ పవర్, మే, 26, దుగ్గిరాల పోలీసులు మెరుపు దాడులతో 2.5కేజీ ల గంజాయి, ద్విచక్ర వాహనం, ఫోన్, 2000రూపాయలు నగదు స్వాధీనం.. 5గురు గంజాయి అమ్మేవారిని,7గురు గంజాయి సేవించేవారు అదుపులోకి తీసుకున్న పోలీసులు... ముద్దాయిలు ఒడిశా గోరకపూర్ నుంచి గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారు... 300 లకు పైగా పాత నేరస్తులకు గంజాయి యూరిన్ టెస్ట్ లు నిర్వహించాం వారిలో 30 మందికి గంజాయి సేవిస్తున్నట్లుగా నిర్ధారణ అయింది.దుగ్గిరాల, మంగళగిరి, తెనాలి, పెద కాకాని పరిధిలోని పలువురు గంజాయి సేవించే వారు ఉండటం గమనార్హం.... మరలా మరలా గంజాయి అమ్ముతూ పట్టుపడితే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తున్నాం... జిల్లాలో ఇప్పటికే పలువురు నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించడం జరిగింది. గంజాయి విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించిన ఎస్పీ వకుల్ జిందాల్..

# మా కుమార్తెకు న్యాయం జరగలేదు

అమరావతి : పెన్ పవర్, మే, 26 తమ కుమార్తెపై అత్యాచారం చేసి హత్య చేసి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ న్యాయం జరగలేదని, పవన్‌కల్యాణ్.. తమ కుమార్తె హత్యను రాజకీయానికి వాడుకుని వదిలేశారని సుగాలి ప్రీతి తల్లిదండ్రులు తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం వారు జగన్‌ను కలిశారు. 2017లో టిడిపి ప్రభుత్వ హయాంలో తమ కుమార్తె సుగాలి ప్రీతిపై అత్యంత కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేశారని తెలిపారు. కేసు విషయంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వివరించారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ కేసును సిబిఐ విచారణకు అప్పగిస్తూ జిఓ జారీ చేశారని, అంతేకాక తమ కుటుంబానికి కర్నూలు నగరంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం, ఐదెకరాల వ్యవసాయ భూమి, ప్రీతి తండ్రి రాజు నాయక్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించారని గుర్తుచేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసును పూర్తిగా పక్కనపెట్టిందని, సిబిఐ విచారణ కూడా నిలిచిపోయిందని తెలిపారు. తిరిగి విచారణ పునరుద్ధరించేలా న్యాయ సహాయం అందించాలని జగన్‌ను కోరారు. బాధిత కుటుంబానికి ఇవ్వాల్సిన పెన్షన్‌ను కూడా టిడిపి ప్రభుత్వం నిలిపివేసిందని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనే కారణంతో పెన్షన్ ఇవ్వడం లేదని స్థానిక అధికారులు తమకు చెప్పారని ప్రీతి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణానికి సాయం చేయాలని పలుమార్లు కోరినా ప్రభుత్వం తమ గోడు పట్టించుకోవడం లేదని జగన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన జగన్ న్యాయం జరిగేలా అన్ని విధాలా కృషి చేస్తామని, అవసరమైన న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# 'లేపాక్షి' ఉద్యోగులకు జీతాల పెంపు : మంత్రి సవిత

అమరావతి: పెన్ పవర్, మే, 26 రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లేపాక్షి దుకాణాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రస్తుతం అందుతున్న మూల వేతనాన్ని అదనంగా 10 శాతానికిపైగా పెంచుతూ చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను లేపాక్షి దుకాణాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కలిసి, పలు సమస్యలపై వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. గడిచిన రెండేళ్ల నుంచి అమ్మకాలు పెంచినట్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ.. లేపాక్షి దుకాణాల్లో 2024-25లో రూ.56.47 కోట్లు, 2025-26లో రూ.60.75 కోట్ల మేర అమ్మకాలు జరపడంపై ఉద్యోగులను అభినందించారు. పెరిగిన అమ్మకాలను దృష్టిలో పెట్టుకుని ఆయా ఉద్యోగుల



స్థాయిని బట్టి 10 శాతానికి పైగా జీతాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రూ.80 కోట్లకు అమ్మకాలు పెంచాలని దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 19 లేపాక్షి దుకాణాలు ఉన్నాయన్నారు. త్వరలో రాజమండ్రి ఎయిర్‌పోర్టులో నూతన దుకాణాన్ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అన్ని లేపాక్షి దుకాణాలను నేటితరం అభిరుచులకు అనుగుణంగా మరమ్మతులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్నారు. హస్త కళాకారులకు ఆర్థిక భరోసా కలిగించేలా 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. జీతాల పెంపుపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# పాతికేళ్ల సేవా తపస్వి అబ్బాస్ ఖాన్

## హుదా సొసైటీ' ఆధ్వర్యంలో పేదలకు బక్రీద్ కానుకలు

## అబ్బాస్ ఖాన్ ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా నిరంతరాయంగా 'హుదా' సేవా ప్రస్థానం



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 26 : చిలకలూరిపేట: పేట కేంద్రంగా గత పాతికేళ్లుగా పేదలకు కొండంత అండగా నిలుస్తున్నారు ప్రముఖ సామాజిక సేవకుడు, 'హుదా సొసైటీ' ఫౌండర్ ప్రెసిడెంట్ అబ్బాస్ ఖాన్. నిరుపేదల ఆకలి తీర్చడమే పరమావధిగా, రాష్ట్రవ్యాప్తంగా మసీదుల నిర్మాణమే ధ్యేయంగా ఆయన నేతృత్వంలోని హుదా సొసైటీ 25 ఏళ్ల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. తాజాగా, బక్రీద్ పండుగను పురస్కరించుకుని అబ్బాస్ ఖాన్ మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం పట్టణంలోని సుమారు 300 మంది పేద కుటుంబాలకు హుదా సొసైటీ తరఫున ఆయన స్వహస్తాలతో చేయూతనందించారు. ప్రతి ఒక్కరికీ నిత్యావసర సరుకులతో పాటు, పొట్టేలు మాంసం మరియు రూ. 200 నగదును పంపిణీ చేశారు. బక్రీద్ పండుగ వరకు ప్రతిరోజు ఈ విధంగా పేదలకు నిత్యావసరాలు, మాంసం అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. "ఏ ఒక్క పేదవాడు కూడా పండుగ పూట ఆకలితో ఉండకూడదు. ప్రతి ఇంటా సంతోషం నిండాలనేదే మా సంకల్పం. సొసైటీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఇటువంటి సేవా కార్యక్రమాలను ఒక బాధ్యతగా కొనసాగిస్తున్నాం."అబ్బాస్ ఖాన్, ఫౌండర్ ప్రెసిడెంట్, హుదా సొసైటీఈ సేవా కార్యక్రమంలో అల్లిమీయా, తలహాఖాన్ తదితరులు పాల్గొని పంపిణీని పర్యవేక్షించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, గత పాతికేళ్లుగా నిరంతరాయంగా సమాజ సేవకు అంకితమైన అబ్బాస్ ఖాన్ అకుంఠిత దీక్షను, ఆయన నేతృత్వంలోని హుదా సొసైటీ కృషిని పట్టణ ప్రజలు, పలువురు ప్రముఖులు ఘనంగా అభినందిస్తున్నారు.

# వికసిత్ భారత్ @2047 జాతీయ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



నాయుడుపేట, పెన్ పవర్, మే 26 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపికైన 10 మంది ప్రతినిధుల్లో ఒకరిగా సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ న్యూ ఢిల్లీలో నిర్వహిస్తున్న "బిల్డింగ్ వికసిత్ భారత్ @2047'' జాతీయ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో సమావేశమై ఆరోగ్యం,విద్యా రంగాల అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,భవిష్యత్ భారత నిర్మాణ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నారు.దేశ అభివృద్ధి లక్ష్యాలతో నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి చర్చల్లో పాల్గొనడం గర్వకారణమని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా యువ నాయకత్వం,సమర్థ పాలన, నాణ్యమైన విద్య మరియు మెరుగైన వైద్య సేవలు కీలకమని ఆమె పేర్కొన్నారు.

# ప్రజల చెంతకు.. ప్రజా నేత..

## అల్లూరు మండలంలో పలు గిరిజన కాలనీల్లో నీటి సమస్యలపై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆకస్మిక పర్యటన..

## "అమృత పథకం కింద ఇంటింటికి కులాయి ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం తీసుకొస్తాం" -- ఎమ్మెల్యే హామీ.





కావలి పెన్ పవర్ ( స్టాఫ్ రిపోర్టర్ ) మే :26 నెల్లూరు జిల్లా, అల్లూరు మండలంలోని పలు గిరిజన కాలనీలలో నెలకొన్న తాగునీటి సమస్యలను తెలుసుకునేందుకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మంగళవారం ప్రత్యక్షంగా పర్యటించారు. అధికారులు, పార్టీ నాయకులతో కలిసి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నీటి కొరతతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మహిళలు, వృద్ధులు ఎమ్మెల్యేను కలిసి తాగునీటి సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.కొన్ని ప్రాంతాల్లో బోర్లు ఎండిపోవడం, మరికొన్ని చోట్ల పైపులైన్లు దెబ్బతినడం వల్ల తాగునీటి సరఫరా సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని మహిళలు వివరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెంటనే అధికారులతో అక్కడికక్కడే చర్చించి తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. అలాగే చెడిపోయిన బోర్లు, పైపులైన్ల మరమ్మతులను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాధాన్య బాధ్యత అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. త్వరలోనే "అమృత పథకం" కింద ప్రతి ఇంటికి కులాయి ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఇంటింటికి నీరు చేరేలా చేసి ప్రజలు ఇకపై నీటి కోసం ఇబ్బంది పడకుండా చూస్తాం" అని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి కార్యాలయాల్లో కూర్చోవడం కంటే గ్రామాలకు వెళ్లి ప్రత్యక్షంగా పరిస్థితులు తెలుసుకోవడమే తనకు ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

గిరిజన కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రోడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోటు ఉండదని తెలిపారు.ఎమ్మెల్యే గ్రామానికి వచ్చి సమస్య ప్రత్యక్షంగా అడిగి తెలుసుకోవడంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు తమ కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# డివైడర్ను ఢీకొన్న ద్విచక్ర వాహనం.

## -- ప్రమాద ఘటన స్థలంలోని మృతి చెందిన మైనర్ బాలుడు.



తిరుపతి క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, మే 26. ముందు వెళుతున్న వాహనాన్ని అధిగమించే ప్రయత్నంలో అదుపుతప్పిన ద్విచక్ర వాహన దారుడు ప్రమాద ఘటన స్థలంలోనే మృతి చెందిన ఘటన తిరుపతి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాళ్లపల్లి సర్కిల్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పోలీసుల వివరాలు మేరకు...... తిరుపతి రూరల్ మండలం, అవిలాల పంచాయితీ, గాంధీ పురం లో నివాసం ఉంటున్న గోపీచంద్ (17) వృత్తిరీత్యా తిరుమల కొండపై కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం తిరుమల నుండి గాంధీ పురం వైపు వెళుతుండగా రాళ్లపల్లి సర్కిల్ సమీపంలో ముందు వెళ్తున్న వాహనాన్ని అధికమించబోయాడు. దీంతో ద్విచక్ర వాహనాన్ని అదుపు చేయలేక డివైడర్ను ఢీకొట్టాడు ఈ ప్రమాద ఘటనలో గోపీచంద్ తల బలంగా రోడ్డుకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న యూనివర్సిటీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని తిరుపతి రూయా మార్చురీ కి తరలించారు. మృతుడు తల్లి శాంతి ప్రియ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన తిరుపతి వెంకటేశ్వరయూనివర్సిటీ ఎస్సై ఎస్వి సుబ్బారెడ్డి విచారిస్తున్నట్లు తెలిసింది.

# మహానాడు విజయవంతం చెయ్యాలి ఆనం రామనారాయణరెడ్డి



ఆత్మకూరు పెన్ పవర్ మే 26. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన పసుపు పండగ అయిన మహానాడు విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రానికే ఆదర్శంగా ఆత్మకూరులో మహానాడు నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో సంగం మండలం సిద్దిపురం.. సంగం.. ఎస్ పేట మండలం చిరమన,ూూ పేట, ఆత్మకూరు రూరల్ పరిధిలో శ్రీధర్ గార్డెన్స్ కళ్యాణ మండపం, మరియు పట్టణ పరిధిలోని రవితేజ కళ్యాణ మండపం ,చేజర్ల మండల కేంద్రం లో నిర్వహించనున్న మహానాడు వేదిక ప్రాంగణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో... యువనేత నారా లోకేష్ సరికొత్త ఆలోచనలకు అనుగుణంగా ఏఐ టెక్నాలజీ తో ఆత్మకూరులో అధునాతన హంగులతో మహానాడు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. ఇప్పటికే అందరికీ ఆహ్వానం పంపించామని తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించబోయే కార్యక్రమం వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆయన వెంట లీల కైవల్యా రెడ్డి, గిరినాయుడు, సోమశిల సాగునీటి సంఘం అధ్యక్షులు కేశవ చౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం..

## కావలిలో 20 మంది మహిళలకు రూ.22,10,480 వడ్డీ లేని సబ్సిడీ రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

## లబ్ధిదారుల ఆటో నడిపిన కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి







కావలి పెన్ పవర్ :( స్టాఫ్ రిపోర్టర్) మే:26 కావలి పట్టణంలో జిల్లా గ్రామాల అభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఏ వెలుగు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. సర్ఫ్ ఉన్నతి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కావలి నియోజకవర్గానికి చెందిన 20 మంది మహిళలకు మొత్తం రూ.22,10,480 విలువైన ఎస్సీ కార్పొరేషన్ ద్వారా.వడ్డీ లేని సబ్సిడీ రుణాలను పంపిణీ చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు అందజేసి ఆత్మీయంగా స్వాగతించిన మహిళలు తమకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే స్వయం ఉపాధి ఎంతో ముఖ్యమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని మహిళల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే కేంద్ర -- రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు చిన్న వ్యాపారాలు, ఆటోలు,కిరాణా దుకాణాలు, ఉపాధి ఆధారిత వ్యాపారాలు ప్రారంభించి కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలు మహిళలకు కొత్త జీవనోపాధి అవకాశాలు కల్పిస్తాయని, ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. లబ్ధిదారులు తమ వ్యాపారాలను విజయవంతంగా నడిపి మరింత మందికి ఆదర్శంగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో ఓ మహిళా లబ్ధిదారు ఆటో కొనుగోలు చేసేందుకు రుణం పొందగా, ఆమె కోరిక మేరకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్వయంగా ఆటో నడిపి అందరినీ ఆకట్టుకున్నారు. మహిళలతో సరదాగా ముచ్చటిస్తూ వారి జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆటో నడిపిన దృశ్యాలు అక్కడ ఉన్న వారిని విశేషంగా ఆకట్టుకోగా, మహిళలు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో కలిసి మాట్లాడి రుణాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందనిహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోడి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ అధికారులు,వెలుగు సిబ్బంది, ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు,పార్టీ నాయకులు,కార్యకర్తలుమరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు యువకుడు దుర్మరణం



నాయుడుపేట, పెన్ పవర్, మే 26 నాయుడుపేట మండలంలోని జువ్వలపాలెం పంచాయతీ కారుమంచి వారి కండ్రిగ గ్రామ పంట పొలాల్లో మంగళవారం సాయంత్రం అకాల వర్షం కారణంగా పిడుగు పడడంతో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. కారుమంచివారి కండ్రిగ గ్రామ పొలాల్లో యువకులు క్రికెట్ ఆడుతుండగా పిడుగు పడింది. దీనితో క్రికెట్ ఆడుతున్న కారుమంచివారి కండ్రిగ గ్రామానికి చెందిన తొప్పాని రవికుమార్ తనయుడు యశ్వంత్ (22 ) అపస్మారక స్థితిలో చేరుకున్నాడు.వెంటనే అతనిని పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు.మృతి చెందిన యశ్వంత్ మెకానికల్ డిప్లమా పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ క్రికెట్ ఆడుతుండగా పిడుగుపాటు రూపంలో మృత్యువు కబళించింది. విగతజీవిగా ఉన్న యశ్వంతను చూసిన అతని తల్లిదండ్రులు రోదించడంతో పలువురు కంటతడి పెట్టుకున్నారు.యశ్వంత్ మరణించడంతో కారుమంచి వారి కండ్రిక గ్రామం మూగబోయింది.చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో అతని తల్లిదండ్రులు ఓదార్చడం ఎవరి వల్ల కాలేదు.కాగా అదే సమయంలో పట్టణంలోని ఎల్ ఏ సాగరం ప్రభుత్వ పాఠశాల పక్కన కొబ్బరి చెట్టుపై పిడుగు పడంతో కొబ్బరి చెట్టు దగ్ధమైంది.

# భగ్గుమన్న పొగాకు రైతులు

ఒంగోలు . పెన్ పవర్, మే 26 పతనమవుతున్న పొగాకు ధరలపైనా, దగా చేస్తోన్న వ్యాపారులపైనా రైతులు భగ్గుమన్నారు. వేలం ఆపేసి ప్రకాశం, మార్కాపురం జిల్లాల పరిధిలోని పలు వేలం కేంద్రాల వద్ద సోమవారం నిరసనకు దిగారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పొగాకు రైతులకు మద్దతుగా అన్ని రైతు సంఘాల, ప్రజాసంఘాలు నేతలు పాల్గొన్నారు. శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న రైతులను పొదిలి, కనిగిరి తదితర కేంద్రాల్లో పోలీసులు అడ్డుకొనే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. రైతులు గట్టిగా ప్రతిఘటించడంతో పోలీసులు వెనక్కు తగ్గారు. ఒంగోలు, వెల్లంపల్లి, టంగుటూరు, పొదిలి, కందుకూరు, కొండపి కేంద్రాల వద్ద పొగాకు రైతులు ఆందోళనకు దిగారు. ధర తక్కువగా నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ కొండపి కేంద్రం వద్ద రోడ్డుపై రైతులు పొగాకు బేళ్లను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఎపి రైతు సంఘం ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కె మాబు మాట్లాడుతూ ఎగుమతి ఆర్డర్లు రాలేదనే సాకుతో వ్యాపారులు పొగాకుకు తక్కువ ధర నిర్ణయించి రైతులను దోచుకుంటున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతులకు గిట్టుబాటు ధర